రాగం :

తాళం :

రచన : శ్రీ దాశరథి గారు

సంగీతం : శ్రీ మంచాళ జగన్నాథరావు గారు

గానం : శ్రీ ఆర్. విశ్వనాథ్ గారు

# 183. మెరుపులు పూవుల దండగా

ప॥ మెరుపులు పూవుల దండగా మబ్బులు మెత్తని దిండుగా

గగనము వెచ్చని శయ్యగా హాయిగ నుందువె తారక

హాయిగ నుందువె తారక ॥మెరుపులు॥

చ॥1 జాబిలితోనే ఆడవా వెన్నెలలోనే పాడవా ॥2॥

తొగలంటేనే కోరిక తొగలంటేనే కోరిక

జగతికి రావే తారక ॥మెరుపులు॥

చ॥2 తెల్ల తామరల మాలతో నల్లకలువ చేలాలతో ॥2॥

సరసీసౌధము జేరగ సరసీసౌధము జేరగ

రావే రంగుల తారక ॥మెరుపులు॥